# ఎమ్మెల్యే కృష్ణారావు హౌస్ అరెస్ట్

కూకట్ పల్లి, జనవరి 24, ప్రజా కలం ప్రతినిధి:
సామాన్య ప్రజల సొంతింటి కలను నిజం చేయడం కోసం ఏర్పడ్డ హౌసింగ్ బోర్డు ఫక్తు రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థగా మారి మోసపూరితంగా భూములును అమ్మడం పట్ల ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ మండలి (టి ఎస్ హెచ్ బి) మోసపూరిత వైఖరిని ఎండగడుతూ రోడ్డులో పోతున్న ప్లాట్ల వేలం ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ వేలం పాట ను అడ్డుకుంటామని ప్రకటించిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో పాటు నియోజకవర్గం లోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులను పోలీసులు శుక్రవారం హౌస్ అరెస్ట్ చేశారు. ఉదయం ఆరుగంటల నుంచి పెద్దయెత్తున పోలీసులను మోహరించి ఎక్కడిక్కడ హౌస్ అరెస్ట్ చేశారు. అయినప్పటికీ వందలాదిగా నాయకులు కార్యకర్తలు ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణారావు నివాసానికి తరలివచ్చారు. దీంతో పోలీసులు ఇంటికి నలువైపులా బారికేడ్లను ఏర్పాటు చేసి నాయకులు కార్యకర్తలను నియంత్రించేందుకు ప్రయత్నించారు. కూకట్పల్లి ఏసీపీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నలుగురు ఇన్స్పెక్టర్లు నాలుగు పోలీసుస్టేషన్ల సిబ్బందిని మొహరించి వేలం పాట కు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ



కూకట్పల్లి నియోజకవర్గంలో సామాన్య ప్రజలు హౌసింగ్ బోర్డు చేతిలో మోసపోవద్దని సూచించారు. ఏకంగా హుడా మాస్టర్ ప్లాన్ లో 100 ఫీట్లు రోడ్డుగా చూపిన కే పీ హెచ్ బి 15 వ ఫేస్ లోని ఖాళీ స్థలాలను, 200 ఫీట్ల రోడ్డుగా చూపిన 7 వ ఫేస్ లోని ఖాళీ స్థలాలను మోసపూరితంగా 80 అడుగుల రోడ్డుగా చూపుతూ రోడ్డు స్థలాలను అమ్మకానికి పెట్టడం హౌసింగ్ బోర్డు అధికారుల నీతి మాలిన చర్యకు నిదర్శనమన్నారు. గడిచిన ఐదు రోజులుగా రోడ్డు స్థలాలను వేలం వేయొద్దని, సామాన్య ప్రజలను మోసం చేయొద్దని హౌసింగ్ బోర్డు అధికారులను కోరినప్పటికీ పట్టించుకోకపోవడంతో వేలాన్ని అడ్డుకుంటామని ప్రకటించినట్లు తెలిపారు. 80 ఫీట్ల రోడ్డుగా నమ్మించి అమ్ముతున్న ఖాళీ స్థలాలను కొనుగోలు చేసిన వారు రోడ్డు విస్తరణతో ప్లాట్లను కోల్పోతారని అప్పుడు జి హెచ్ ఎం సి ద్వారా నష్టపరిహారం ఇప్పించాలని రోడ్డు ఎక్కుతారని, ఇవ్వన్ని ముందస్తుగా గ్రహించి హౌసింగ్ బోర్డు అధికారులు రోడ్డులో పోయే ప్లాట్లను వేలం నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా జీవో నంబర్ 6 ప్రకారం వందగజాల లోపు స్థలాల్ని పక్క ఇంటివారికి లేదా పక్కనే ఉన్న ప్లాట్ల యజమానులకు మార్కెట్ వాల్యూ ప్రకారం కేటాయించాల్సి ఉన్నప్పటికీ వేలానికి పెట్టడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ భూములను అమ్మితే అన్ని సక్రమంగా ఉంటాయని సామాన్య ప్రజలు నమ్మకంతో కొంటారని అయితే హౌసింగ్ బోర్డు అధికారులు మాత్రం ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రోడ్డులో ప్లాట్ పోతే కొన్నవారికి రోడ్డు నిర్మాణం చేస్తున్న సంస్థ(జి హెచ్ ఎం సి) నష్టపరిహారంగా టీ డి ఆర్ (ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్) ఇస్తుందని చెపుతున్న హౌసింగ్ బోర్డు అధికారులు అదే టీడీఆర్ ను వారే తీసుకోవచ్చుకదా అని ప్రశ్నిస్తే మాత్రం సమాధానం చెప్పడం లేదని అన్నారు. టీడీఆర్ గృహ నిర్మాణ సంస్థ అయిన హౌసింగ్ బోర్డు కు ఎక్కువగా ఉపయోగపడుతుందని, సామాన్యులకు పావు వంతు కూడా ఉపయోగం ఉండదని తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా నిబంధనలమేరకు హౌసింగ్ బోర్డు స్థలాల వేలంలో పాల్గొనేందుకు బ్యాంకు ద్వారా డిడి తీసుకునప్పటికీ అనుమతించకపోవడం ప్రభుత్వ అడ్డగోలు విధానాలకు అద్దం పడుతుందని అన్నారు. పోలీసులు కూడా పరిధి దాటి వ్యవహరిస్తున్నారనీ, చట్టప్రకారం వేలం పాట లో పాల్గొనే హక్కు ఉన్నప్పటికీ అనుమతించకపోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని విమర్శించారు. ఇప్పటికైనా హౌసింగ్ బోర్డు అధికారులు తమ తప్పును తెలుసుకొని వెంటనే రోడ్డు స్థలాల వేలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## మొబైల్ ఫోన్ రికవరీ బాధితుడికి అందజేత

ఎల్లారెడ్డి జనవరి 24 ప్రజా కలం ప్రతినిధి : ఓ బాధితుడు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను సీఈఐఆర్ వెబ్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి అతడికి అందించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలేపల్లి సుధాకర్ అనే వ్యక్తి తన రెడ్మీ మోడల్ మొబైల్ ఫోన్ను గత సంవత్సరం సెప్టెంబర్ 10వ తేదీన ఎల్లారెడ్డి పట్టణంలో పోగొట్టుకున్నాడని తెలిపారు. అనంతరం అతను అదే నెల 20వ తేదీన తన మొబైల్ ఫోన్ పోయినట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడన్నారు. అతడి ఫిర్యాదు ఆధారంగా విచారణ నిర్వహించి మొబైల్ ఫోన్ రికవరీ చేసి బాధితుడికి అందించినట్లు ఆయన తెలిపారు. తన మొబైల్ ఫోన్ రికవరీ చేసి అందించినందు కు బాధితుడు ఎస్సై తో పాటు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా పరిటాల రవి వర్ధంతి వేడుకలు

కూకట్ పల్లి, జనవరి 24, ప్రజా కలం ప్రతినిధి:
పరిటాల రవీంద్ర వ్యక్తి కాదు వ్యవస్థని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. పరిటాల రవీంద్ర వర్ధంతి కార్యక్రమాన్ని అయన అభిమానులు కూకట్ పల్లి నిజాంపేట్ రోడ్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత, తాడిత జనుల కోసం పరిటాల రవీంద్ర చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రవి మరణించి 20 సంవత్సరాలు ఐనా ప్రజల గుండెల్లో ఆయన ఎప్పటికీ నిలిచి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మేకల రమేష్, శివ చౌదరి, మధు, నలినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన అందరికీ పథకాలు అందాలి
## లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ : కొలిచేలిమి స్వామి

గజ్వేల్:24 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )
మల్లన్నసాగర్ ముంపు గ్రామాల్లోని అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ కొలిచెలిమి స్వామి అన్నారు. శుక్రవారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడారు. మల్లన్న సాగర్ లో గ్రామాలు కోల్పోయి ప్రజలంతా దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ముంపు గ్రామాల ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ నాయకులు కార్యకర్తలకే పథకాల లబ్ధిదారుల జాబితాలో అవకాశం కల్పిస్తున్నారని, దీని వల్ల ముంపు గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. న్యాయంగా అర్హులైన ప్రజలకు అందాల్సిన రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు, రైతు భరోసా ఆత్మీయ భరోసా తదితర పథకాలు బేషరతుగా అందించాలనీ డిమాండ్ చేశారు. గజ్వేల్ రెవిన్యూ పరిధిలో గ్రామాలు ఉండడం వలన ఉపాధి హామీ కార్డు ఇవ్వలేదని, వెంటనే ఉపాధి హామీ కార్డులు ఇచ్చి ఆత్మీయ భరోసా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.



# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా..!?

### -అర్హులకు రేషన్ కార్డులు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం శోచనీయం
### -అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాల ప్రచారాన్ని ప్రజలు నమ్మరు-టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి




గజ్వేల్:24 జనవరి 2025
( ప్రజా కలం ప్రతినిధి )
పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇవ్వలేదని, రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం శోచనీయమని, రేషన్ కార్డులపై బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని నిందించడం విడ్డూరంగా ఉందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాని యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంపై ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు ఎవరు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులు అందరికి వర్తింప చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని నాయిని యాదగిరి తెలిపారు. గ్రామాలలో గ్రామసభలు, పట్టణాలలో వార్డు సభలు జరుగుతున్నాయని ఆయా పథకాలకు అర్హులైన వారు సభల వద్దకు వెళ్లి అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అన్ని పథకాల కోసం లబ్ధిదారులను గ్రామ, వార్డు సభల్లోనే ఎంపిక చేస్తారని, అర్హత ఉండి జాబితాలో పేర్లు రాని వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీల నాయకుల విషప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాలలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై విమర్శలు చేస్తూ రాజకీయ లబ్ధి కోసం పాకులాడుతున్నారని, సభల వద్ద ప్రజల పక్షాన మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న పదివేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందన్నారు. భారతదేశంలోనే మొదటి సారిగా భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వంకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అర్హులు అందరికీ అందిస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును పొందుతున్నామని, 500 కు గ్యాస్ తీసుకుంటున్నామని, ఐదు నుంచి పది లక్షల వరకు ఆరోగ్యశ్రీని పెంచుకున్నామని నాయిని యాదగిరి గుర్తు చేశారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ జరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, సన్న వడ్లకు ఐదు వందల రూపాయల బోనస్ అందజేసి ఎప్పుడూ లేనివిధంగా రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే ప్రభుత్వం డబ్బులను జమ చేసిందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధిని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఈ నాలుగు పథకాలను కూడా ప్రభుత్వం అర్హులకు అందజేసి విజయవంతంగా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, సంక్షేమ పథకాల అమలుపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను ఎవరు పట్టించుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మల్లం సుమతి

గజ్వేల్ నియోజకవర్గం: 24 జనవరి( ప్రజా కలం ప్రతినిధి )
గజ్వేల్ మండలం కోల్గూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెప్యాల రామయ్య మరణించిన విషయం తెలుసుకొని తాజామాజీ సర్పంచ్ మల్లం రాజు సతీమణి మల్లం సుమతి శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మల్లేశంగౌడ్, సత్తాగౌడ్, నర్సింలు గౌడ్, పుల్లయ్య, బైరయ్య, భాగిరెడ్డి, జనార్ధన్, గొడుగు, మల్లయ్య, లచ్చపతి, యాదగిరి లక్ష్మీనారాయణ మాజీ వార్డ్ నెంబర్ గొడుగు బాలకిషన్ నరేష్ గౌడ్ సాయికుమార్ గౌడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# ఏఎస్ రావు నగర్ డివిజన్ లో బిజెపి జెండా ఎగరవేస్తాం : తుమ్మల సంధ్యారెడ్డి



మల్కాజిగిరి,జనవరి 24, (ప్రజా కలం ప్రతినిధి)
భారతీయ జనతా పార్టీ డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షురాలుగా తుమ్మల సంధ్యారెడ్డి నియమింపబడిన సందర్భంగా శుక్రవారం వారి నివాసంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఈ నెల 13వ తేదీన బిజెపి రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షురాలిగా తుమ్మల సంధ్యా రెడ్డి ని నియమిస్తూ ప్రకటించారని సంధ్యా రెడ్డి తనను అధ్యక్షురాలుగా నియమించిన రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ కి,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ప్రభాకర్,ఎంపీ ఈటల రాజేందర్ కి,జిల్లా ఎన్నికల అధికారి ఆచారి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆమె మాట్లాడుతూ అన్నారు. తనపై విశ్వాసంతో డివిజన్ అధ్యక్షురాలి బాధ్యతలను అప్పగించినందుకు డివిజన్లో అందరినీ కలుపుకొని ముందుకెళ్తానని పార్టీ పటిష్టతకు అభివృద్ధికి కృషి చేస్తానని డివిజన్ లో బిజెపి జెండాను ఎగరవేస్తామని తెలియజేశారరు.అదేవిధంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 26వ తేదీన 76వ గణతంత్ర దినోత్సవాన్ని డివిజన్ లో ప్రతి బూతులో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.పార్టీ శ్రేణులు సంధ్యారెడ్డిని అధ్యక్షురాలుగా ఎన్నుకున్న శుభ సందర్భంలో టపాకాయలు పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అంబటి వెంకటాచలం,జిల్లా కార్యవర్గ సభ్యులు జీవీఎన్ రావు సీనియర్ నాయకులు ఉమా శ్రీధర్,సంపత్ రావు, రణం సిద్ధు తదితరులు పాల్గొన్నారు .

## ఆలయ నిర్మాణాన, అభివృద్ధికి నా సహకారం ఉంటుంది
### మైనంపల్లి హనుమంతరావు

మల్కాజిగిరి,జనవరి24, (ప్రజా కలం ప్రతినిధి) మల్కాజ్గిరి ఆంజనేయస్వామి దేవాలయం నూతన నిర్మాణ పనులకు నా సహకారం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు.ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణంలో భాగంగా గడప ఏర్పాటు



పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శుక్రవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ వారితో మాట్లాడుతూ ఆలయ నిర్మాణ అభివృద్ధికి తన వంతు సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,యాదవ సంఘం నాయకులు రాధాకృష్ణ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జి ఎన్ వి సతీష్ కుమార్,గుండా నిరంజన్,పార్థసారథి,ఇస్త్రారి, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.


## ఆసుపత్రుల్లో వైద్య సేవలను మరింత మెరుగుపరుస్తాం: డీఎంఈ

హైదరాబాద్, జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి):
రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులను మరింత మెరుగుపరుస్తామని అన్నారు డీఎంఈ డాక్టర్ నరేందర్ కుమార్. నరేందర్ కుమార్ నియామకం తర్వాత వివిధ ఆస్పత్రులకు సంబంధించిన సూపరిండెండెంట్ లు, వైద్యులు, సిబ్బంది ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలను మరింత మెరుగుపరచడం ద్వారా పేద వర్గాలకు ఉత్తమమైన వైద్య సేవలు అందించగలుగుతామని అభిప్రాయపడ్డారు డీఎంఈ. వైద్య కళాశాలలో ఉన్న అధ్యాపకుల, సిబ్బంది, ఆసుపత్రుల్లో ఉన్న డాక్టర్ల కొరతను తీర్చేందుకు తన వంతుగా ప్రయత్నిస్తానని డీఎంఈ నరేందర్ కుమార్ తెలిపారు. నిలోఫర్ ఆసుపత్రి డెవలప్మెంట్ సొసైటీ కి హెల్ప్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని డీఎంఈ అన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ పీడియాట్రిక్స్ గా నీలోఫర్ ఆసుపత్రిని చూపిస్తానని కూడా చెప్పారు. ఈ సందర్భంగా నీలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్ రవికుమార్, వైద్యులు, సిబ్బంది కోఠిలోని డీఎంఈ కార్యాలయంలో నరేందర్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపి, పుష్పగుచ్చాన్ని అందజేశారు.



## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు పుట్టినరోజు వేడుకలు

మల్కాజిగిరి,జనవరి24, (ప్రజా కలం ప్రతినిధి)
ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కవిత పుట్టినరోజు సందర్భంగా స్థానికంగా చింతల్ బస్తీ, మల్కాజిగిరి లో ఉన్న మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రావ్ ల విగ్రహాల వద్ద స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఘనంగా కేక్ కట్ చేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉద్యమకారులు శ్రీరామ్ ఉపేందర్,నీలం సతీష్,బాబురావు పటేల్, గఫూర్,మేకల నరసింగరావు,మాదేవి ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.



## దుఃఖంలోనూ ఆదర్శంగా నిలిచిన కుటుంబం

మల్కాజిగిరి,జనవరి24, (ప్రజా కలం ప్రతినిధి)



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు దుఃఖంలోనూ వారి కుటుంబ సభ్యులు యువకుడి అవయవాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారు. మల్కాజిగిరి కి చెందిన మనోజ్ కుమారుడు వంశీ (24) అమెజాన్ ఉద్యోగి. ఈనెల 23వ తేదీ స్నేహితుతో కలిసి కొమరవెల్లి మల్లన్న దర్శనానికి వెళ్లి బైక్ మీద తిరిగి వస్తుండగా కొమరవెల్లి మండలం ఐనాపూర్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అతని స్నేహితుడు మృతి చెందగా తీవ్రంగా గాయపడిన వంశీని మొదట సిద్దిపేట ఆసుపత్రి తర్వాత గాంధీ ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు. దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు అతని నేత్రాలు కిడ్నీలు దానం చేశారు.

## ఎవరు అధైర్యపడవద్దు అర్హులందరికీ అన్ని పథకాలు అందిస్తాం

### -ఇందిరమ్మ ఇళ్లలో పారదర్శకత పాటిస్తాం

గజ్వేల్: 24 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 16 వ వార్డు లో వార్డు



కౌన్సిలర్ తలకొక్కుల దుర్గాప్రసాద్ మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఈదుగాని శివులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూమిని ప్రశాంత్ మంద నరేష్ పూల సత్యనారాయణ పెర్క నాగరాజు ఆధ్వర్యంలో ప్రజా పాలన నిర్వహించారు. వార్డు సభలో భాగంగా రేషన్ కార్డులు ఇందిర ఇండ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై గల దరఖాస్తులను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన కౌన్సిలర్ వరలక్ష్మి కనకయ్య

గజ్వేల్:24 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )



గజ్వేల్- ప్రజ్ఞాపూర్ లోని మూడవ వార్డులో శుక్రవారం నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళితో కలిసి భూమి పూజ చేసిన కౌన్సిలర్ వరలక్ష్మి కనకయ్య. అనంతరం వారు మాట్లాడుతూ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి నలభై లక్షల రూపాయల మున్సిపల్ నిధులుకు కొబ్బరికాయ కొట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, వార్డ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, యువకులు, మహిళలు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్‌లో తగ్గిన రియల్ జోష్

హైదరాబాద్ : గృహ విక్రయాలు 2024లో 5 లక్షల యూనిట్ల నుంచి 4.70 లక్షల యూనిట్లకు పడిపోయాయి. హైదరాబాద్‌లో అత్యధిక క్షీణత కనిపించింది. ఢిల్లీ-ఎన్సీఆర్, నవీ ముంబై నగరాల్లో మాత్రమే అమ్మకాలు పెరిగాయి.టాప్ 9 నగరాల్లో హౌసింగ్ సేల్స్ 9 శాతం క్షీణించి 4.7 లక్షల యూనిట్లకు పరిమితమయ్యాయి. అదే సమయంలో సార్వత్రిక ఎన్నికలు, రుతుపవనాల కారణంగా కార్యకలాపాలు రెండొంతులు తగ్గడంతో 2024లో కొత్త సరఫరా 15 శాతం క్షీణించి 4.11 లక్షల యూనిట్లకు పడిపోయిందని ఎన్ఎస్ఈ లిస్టెడ్ రియల్ ఎస్టేట్ డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాప్ ఈక్విటీ నివేదిక తెలిపింది.2023లో విక్రయించిన యూనిట్ల సంఖ్య 5.14 లక్షలు కాగా, 2023లో లాంచ్ చేసిన యూనిట్ల సంఖ్య 4.81 లక్షలుగా ఉంది. 2024 లో 9 నగరాలలో రెండు నగరాల్లో మాత్రమే గృహాల అమ్మకాలు పెరిగాయి. నవీ ముంబై అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. కాగా హైదరాబాద్ అత్యధిక క్షీణతను నమోదు చేసింది. 2024లో నవీ ముంబైలో గృహ విక్రయాలు 16 శాతం పెరిగి 33,870 యూనిట్లకు చేరుకున్నాయి. ఢిల్లీ-ఎన్సీఆర్‌లో గృహ విక్రయాలు 2024లో 5 శాతం పెరిగి 43,923 యూనిట్లకు చేరుకున్నాయి. బెంగళూరులో గృహ విక్రయాలు 9 శాతం క్షీణించి 60,506 యూనిట్లకు పరిమితమయ్యాయి. చెన్నైలో గృహ విక్రయాలు 11 శాతం క్షీణించి 19,212 యూనిట్లకు, హైదరాబాద్ లో 25 శాతం క్షీణించి 61,722 యూనిట్లకు పరిమితమయ్యాయి. ముంబైలో 6% తగ్గి 50,140 యూనిట్లకు, పూణేలో 13% తగ్గి 92,643 యూనిట్లకు, థానేలో 5% తగ్గి 90,288 యూనిట్లకు చేరుకున్నాయి. కోల్‌కతాలో గృహ అమ్మకాలు 2024 లో 1% తగ్గి 18,595 యూనిట్లకు చేరుకున్నాయి. తొమ్మిది నగరాలకు గాను 4 నగరాల్లో కొత్త సరఫరా పెరిగింది. ఢిల్లీ-ఎన్‌సిఆర్ అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. హైదరాబాద్ అత్యధిక క్షీణతను నమోదు చేసింది.2023 పీక్ ఇయర్ కావడంతో 2024లో హౌసింగ్ సప్లై, సేల్స్ తగ్గడానికి బేస్ ఎఫెక్ట్ కారణం. అయితే 2024 లో సరఫరా-డిమాండ్ నిష్పత్తి 2023లో మాదిరిగానే ఉంది. ఇది స్థిరాస్తి రంగం మౌలికాంశాలు బలంగా, ఆరోగ్యంగా ఉన్నాయని సూచిస్తుంది " అని ప్రాప్ ఈక్విటీ సీఈవో, వ్యవస్థాపకుడు సమీర్ జసుజా అన్నారు.

# థూ థూ మంత్రంగా విచారణ

### - విద్యాశాఖ అధికారుల వింత తీరు
### - రింగ్ మాస్టర్ ఎ.డి పేరు లేకుండానే విచారణ




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 24 :

మూడు నెలలు సెలవులో ఉన్న విద్యాశాఖలోని ఉద్యోగి శ్రీనివాస్ వేతన బిల్లును చేసిన ఘటన. ఈ ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యాశాఖ లోని ఏ.డి మరియు బి4 సెక్షన్ క్లర్కులు, ఎకౌంట్స్ సిబ్బంది. దీనికి సంబంధించి విచారణ అధికారిగా ఏ.సి విజయభాస్కర్ మరియు జిసిడిఓ భాగ్యలక్ష్మిని నియమించగా వీరికి విద్యా శాఖలోని అధికారులు ఒత్తిడి చేసి సమస్యను తప్పుదారి పట్టించే విధంగా రిపోర్టును తయారుచేసి క్లీన్ చీట్ ఇవ్వమని కోరగా ఇలాంటి విచారణ చేయడం మా వల్ల కాదు అని విచారణ అధికారి బాధ్యతలు నుండి మమ్మల్ని తప్పించమని ఉన్నత అధికారిని కోరి పక్కకు జరగడం జరిగింది. విజిలెన్స్ అధికారులు కూడా జరిగిన తప్పు పై సమాచారాన్ని సేకరిస్తున్న సందర్భంగా తెలుసుకున్న విచారణ అధికారులు క్లీన్ చీట్ ఇవ్వలేమని విచారణ నుంచి తప్పుకున్నారని లోకం కొడై కోస్తున్నది. కోషనర్ లేకుండా విచారణ కొనసాగేనా ? తేది :17/01/25 శుక్రవారం రోజున అతి తెలివిగా విచారణ అధికారిగా నిజామాబాద్ రూరల్ ఎంఈఓ సేవ్లా ను నియమించడం. అంతే తెలివిగా ఎంఈఓ . సేవ్లా తేదీ:18/01/25 శనివారం రోజున ఎంక్వయిరీ ని చేయడం కోషనర్ లేకుండానే రూల్ -20 ఆఫ్ సి.సి.ఏ రూల్స్ 1991 కు వ్యతిరేకంగా విచారణ కొనసాగడం . మూడు నెలలు సెలవులో ఉండి జీతం తీసుకున్న సిబ్బంది విచారణలో లేకపోవడం ? వీరందరూ లేనిది విచారణ ఎలా సాధ్యం ? తూ తూ మంత్రంగా విచారణ సాగింది.

జీతం చేసిన ఏ.డి స్టేట్మెంట్లు లేకుండానే విచారణ కొనసాగుతుంది. ఏ.డీ చేసిన తప్పుకు ఎం.ఇ.ఓ స్థాయి అధికారి విచారణ చేపట్టవచ్చా ?

కళ్ళు మూసుకొని మూడు నెలల జీతం చేసిన దానికి ఎ.డి, బి4 సెక్షన్ చేసిన ఉద్యోగులు, అకౌంటు ఉద్యోగులు మరియు జీతం తీసుకున్న ఉద్యోగి ఇందులో బాధ్యులు. వారిపై చర్యలు తీసుకునే విధంగా విచారణ కొనసాగలేదు.

విద్యాశాఖలో ఏ.డి రింగ్ మాస్టర్ కనుసన్నులోనే విచారణ జరిగిందనే వినికిడి. విద్యాశాఖలో ఏ.డి దే రాజ్యం ఆమె చెప్పిందే వేదం. విద్యాశాఖ అధికారికి సైతం గుప్పిట్లో పెట్టుకుని విద్యాశాఖ సిబ్బందిని కూడా ఇబ్బంది పెడుతున్న వైనం ? చాలా ఫైల్లు పెండింగ్ లో ఉన్న అందులో ఉపాధ్యాయుల సెక్షన్లు కలిగిన సిబ్బందుల దగ్గరికి వెళ్లి బలవంతంగా వారి తోటి ఫైల్లు పెండింగ్లో లేవని రాయించుకుని తీసుకున్నట్లు సమాచారం. అతి తెలివిగా విద్యాశాఖ అధికారికి అందజేయడం వెన్నతో పెట్టిన విద్య ఏ. డీ లాంటి అధికారికే చెలుతుంది. కిందిస్థాయి సిబ్బందిని ఏ.డి (కంట్రోల్) ఆధ్వర్యంలో పనిచేస్తారు కావున ఆమెకు భయపడి కిందిస్థాయి ఉద్యోగులు ఎలాంటి ఫైళు పెండింగ్లో లేవని వ్రాసి ఇచ్చినట్లు లోకం కోడైకొస్తున్నది.

వాస్తవానికి విద్యాశాఖలో చాలా ఫైళు (కారుణ్య నియామకం, మెడికల్ బిల్లులు, ప్రైవేట్ పాఠశాల ల ఫైళ్లు, ఉపాధ్యాయుల విచారణ ఫైల్లు)పెండింగ్లో ఉన్నాయి ఇది నగ్న సత్యం.

ఉపాధ్యాయ వర్గం నుండి తప్పు జరిగితే వాటి పైన విచారణ అధికారికి నియమించి ఉత్తర్వులు ఇస్తే దానికి 4 నుండి 6 నెలల వరకు విచారణ కొనసాగుతుంది. ఇంక్వైరీ రిపోర్ట్ లేకుండానే చర్యలు తీసుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి.

ఆరోపణలు ఎదుర్కొంటున్న కార్యాలయ సిబ్బందిలో కొందరు సూపరింటెంట్ పదోన్నతుల జాబితాలో ఉన్నందున వారిని క్లీన్ చీట్ ఇచ్చి పదొన్నతులు కల్పించారు.

ఏ.డి.ని , నిర్మల్ డి ఈ ఓ గా ఉన్నత అధికారులు ఇచ్చిన ఉత్తర్వులు వచ్చాయని తెలుసుకొని అతి తెలివిగా అదే రోజు వైద్య సెలవుపై వెళ్లడం జరిగింది. నిర్మల్ జిల్లా నూతన విద్యాశాఖ అధికారి విధులలో చేరిన రోజునే ఏ.డి అదే రోజు నిజామాబాద్ తన కార్యాలయంలో విధుల్లో చేరడం జరిగింది. ఉత్తరువులిచ్చిన డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులకు సమాచారం ఇవ్వకుండానే తప్పుదారి పట్టించి విధుల్లో చేరడం చర్చనీయాంశంగా మారింది. వీటిపై కూడా అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఎఫ్ ఏ ఓ గా బాధ్యతలు ఏ.డికి ఇవ్వకుండా ఏ.సికి నియమించడం సరైనదా ?

సమగ్ర శిక్ష లోని ఫైనాన్స్ ఎకౌంట్ ఆఫీసర్ గా పిలువబడే పోస్టును డీడియో గా ఉన్న ఏ.డి నీ మాత్రమే నియమించాలి. దీనికి విరుద్ధంగా ఏడికి బాధ్యతలు ఇవ్వకుండా ఏసి విజయభాస్కర్ ని ఇచ్చారు. ఎందుకంటే మాజీ విద్యాశాఖ అధికారిని భయపెట్టించి తను ఆ బాధ్యతల నుండి తప్పించుకున్నది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు గమనించాలి.

ఇకపై తీసుకుంటారో లేదో వేచి చూడాలి ?

### ఈనెల 28న వెయ్యి గొంతులు లక్ష డప్పుల

# ప్రదర్శనను విజయవంతం చేద్దాం

- మహేశ్వరంకి 28న మందకృష్ణ మాదిగ రాక
- రావుగళ్ల బాబు మాదిగ
- ఎమ్మెస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు
- దేశాపగా రాంచందర్ మాదిగ
- ఎంఎస్పి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ



మహేశ్వరం, జనవరి 24,(ప్రజా కలం)

మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహేశ్వరం మండల ఇంచార్జ్ ఒక్కని రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ గార్ల ఆధ్వర్యంలో మాదిగ కళాబృందం రథయాత్ర, ఈరోజు మహేశ్వరం మండలం లో కల్వకొలు, పెద్యాల, మాంసన్పల్లి, ఆకాన్పల్లి, గట్టుపల్లి,గ్రామలా మిదుగా కళాబృందం రథయాత్ర, డప్పు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగాళ్ళ బాబు ఎంఎస్పి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాంచందర్ మాదిగ గారు, ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగాళ్ల ప్రశాంత్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగలు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలనే డిమాండ్ తో గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన జరగబోతుంది. ఈ యొక్క మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈనెల 28 రంగారెడ్డి జిల్లా కేంద్రంలోని మహేశ్వరం మండల్ కేంద్రంలో వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహా మహా ప్రదర్శన జరుగుతుంది ఈయొక్క ప్రదర్శనకు మహాజన నేత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు కావున మాదిగలు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు డప్పుతో కదలి రావాలని వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహా ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ,మాజీ ఎంపీటీసీ హన్మగాళ్ల చంద్రయ్య మాదిగ,బాచిలకూర స్వామి, రాంచందర్, యాకనుపల్లి మాజీ సర్పంచ్ యాదయ్య,కల్వకొలు మాజీ ఉపసర్పంచ్ తిరుమెలి యాదయ్య, ఎంఎస్పి మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ,కొత్త గూడెం సమయ్య మాదిగ, కొండని లక్ష్మణ్,ఎర్ర యాదగిరి,తొంట రవీందర్,నర్కుడ అర్జున్ మాదిగ, గుండెపు రాములు మాదిగ,అశపల్లి శంకరయ్య, ఏర్పుల గణేష్, కొండని మహేందర్, ఎర్పుల శంకరయ్య, శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.




# జలమండలిలో ట్రేడ్ యూనియన్ ఎన్నికల పోరు,ప్రచారం జోరు

### ఎన్నిక ప్రచారంలో దూసుకు పోతున్న టీజేఈయూ

హైదరాబాద్, జనవరి 24 (ప్రజాకలం ప్రతినిధి):

జలమండలి ఉద్యోగుల సమస్యలను పరిష్కారంకు తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ కట్టుబడి ఉందని,టీజేఈయుూ అధ్యక్షులు చెవ్వ సతీష్ కుమార్ స్పష్టం చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ కార్మిక విభాగసంగం పూర్తిగా విఫలం చెందారని, కార్మికులకు చేసింది ఏం లేదని ధ్వజమెత్తారు.తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ (టీ-జేఈయూ) ఆధ్వర్యంలో డివిజన్ -12 కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న నేతలు రెండు పర్యాయాలు అధికారిక యూనియన్‌గా పిలిచినా వారు కార్మికులకు చేసిందేమిలేదని ఏద్దేవా చేశారు.కేవలం బోర్డు ఆస్తులు కూడబెట్టు-కోవడానికే సమయం వెచ్చించారని ఆరోపించారు. కార్మికులకు ఇచ్చిన హామిలను తుంగలో తొక్కి, నెరవేర్చలేదని ఆరోపించారు. ప్రమోషన్ బై ట్రాన్ఫర్ కోసం ఎండీ అశోక్ రెడ్డితో చర్చించగా ఈ నెల 24న ర 150 ప్రమోషన్ బై ట్రాన్స్ఫర్ రిలీజ్ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సతీష్, రాజ్ రెడ్డి సాధించిన ఘనతని పేర్కొన్నారు. కార్మికులకు ఆరోగ్య బీమా, హైల్త్ కార్డుల విషయంలో తీవ్ర అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. అప్‌గ్రేడేషన్ పోస్టుల సంఖ్య పెంచుతామని కాలం వెళ్ళదీసిన రాంబాబు వబ్బం గడిపారని ఆరోపించారు. అప్‌గ్రేడేషన్ పోస్టులు పీఅండ్ఏ, ఎఫ్అండ్ఏ,రి-టైర్ మెంట్ గ్రాడ్యూవిటీ,డెత్ గ్రాడ్యూవిటీ- అమలు కావడం లేదన్నారు.బోర్డు ప్రొసిడింగ్స్ అమలు చేసినా కార్మికులకు రి-టైర్ మెంట్, డెత్ గ్రాడ్యూవిటీలు నిల్చిపోయాయని ఆవేధన వ్యక్తం చేశారు. టీ-జేఈయూ నాయకత్వంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో జనరల్ ట్రాన్స్ ఫర్స్ చేసి కార్మికులకు న్యాయం చేశామని వివరణ ఇచ్చారు.ప్రతి కార్మికుడికి న్యాయం జరిగేవరకు తమ యూనియన్ పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు.జలమండలి లో జరగబోయే ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో టీ-జేఈయుూను గెలిపించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కె.రాజ్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌లు ఎండీ. జహంగీర్,అల్లి శ్రవాన్ కుమార్, ప్రధాన కార్యదర్శి టీపీ.రాఘవేంద్ర రాజ్, ఈ.చంద్రశేఖర్,బి.దేవేందర్, సయ్యద్ హాశం, అజయ్ నాథ్, బి.శ్రీనివాస్, బి.రామచందర్, బి.మహేష్, డివిజన్ 12 నాయకులు శ్రీకాంత్, రాజు, రిజ్వాన్, మహేష్ దాస్, నర్సింగ్, మనోహర్ చారీ, రంజిత్ కుమార్, బాలకృష్ణ, ఫ్రాన్సిస్, రవి, రోహిత్, ఆరిఫ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.